సంపుటి :02 సంచిక :82 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

శనివారం 10, మే 2025

ఉష్ణోగ్రతలు
కనిష్ఠం : 27
గరిష్ఠం : 38

## 13 కిమీ. ఐఆర్ఆర్




- భూములు అందజేసిన రైతులకు వెంటనే పరిహారం
- పైడిపల్లి వద్ద స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు
- దామెర చెరువు సుందరీకరణ
- జిల్లా కలెక్టర్ సత్య శారద

> 02

## సరస్వతి పుష్కరాలకు వెళాయె

- ఈ నెల 15 నుంచి అట్టహాసంగా ఉత్సవాలు
- కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు

> 04

లక్షలాదిగా తరలిరానున్న భక్తులు
అందుబాటులోకి ప్రత్యేక యాప్
యాప్ లో భక్తులకు సమస్త సమాచారం





# కాల్పుల విరమణ

### భారత్ – పాక్ మధ్య ఉద్రిక్తతలకు విరామం

- రెండు వైపులా చర్చలు ఒక కొలిక్కి
- కర్రెగుట్ట కూంబింగ్ బృందం.. తిరిగి సొంత స్థానాలకు..
- తదుపరి ప్రణాళికపై కసరత్తు



కొద్దిరోజులుగా భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొని రెండు వైపులా దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. రెండు దేశాలు తమ ఆయుధ సంపత్తిని వినియోగించి పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ దాడుల కారణంగా భారత్ కంటే పాకిస్థాన్ కు ఎక్కువ నష్టం జరిగింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందాలు కుదరడంతో సమస్య ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తున్నది శనివారం సాయంత్రం 5గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. ఈ మేరకు భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ దీనిపై స్పష్టతనిచ్చారు. కాల్పుల విరమణ ప్రభావం ఆపరేషన్ కగార్ పైనా పడింది. తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలో కూంబింగ్ పైనా పైనా ఈ ప్రభావం పడింది. దశల వారీగా భద్రతా బలగాలను కేంద్రం వెనక్కి రప్పిస్తున్నది. నిన్నమొన్నటివరకూ కూంబింగ్ నిర్వహించి మావోయిస్టులను మట్టుపెట్టిన ప్రభుత్వం కాస్త వెనక్కితగ్గింది. మావోయిస్టులను ఎరివేతను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కేంద్రం వెనకడుగు వేసింది. ఉన్నఫళంగా కర్రెగుట్టలో ఉన్న భద్రతా బలగాలన్నింటిని తిరిగి తమ యాథావిధి స్థానాలకు వెళ్లాలని ఆదేశించిది.

- అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి

> 05

## పుష్కర పనులు రేయింబవళ్లు జరగాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- సరస్వతి పుష్కరాల పనుల పరిశీలన

> 02



సంక్షేమ శాఖలో వరంగల్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఆధ్వర్యంలోని బాల రక్షాభవన్ లో అక్రమాలు చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఈ బాల రక్షాభవన్ లో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగులు తమ విధుల నిర్వహణలో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీరిలో ఎనిమిది మంది ఉద్యోగులు పిల్లల వద్దకు వెళ్లకుండానే వెళ్లినట్లు రికార్డులు సృష్టించి అదనపు ప్రయాణభత్యాన్ని డ్రా చేసినట్లు తెలిసింది. సదరు ఉద్యోగులు సుమారు ఎనిమిది నెలలకు సంబంధించి అదనపు ప్రయాణ భత్యాన్ని అక్రమంగా విడుదల చేసినట్లు విచారణలో రుజువైంది. దీంతో ఈ ఎనిమిది మంది ఉద్యోగుల నుంచి సుమారు రూ.1.45 లక్షలు రికవరీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వరంగల్ జిల్లా సంక్షేమ అధికారి అదనపు ప్రయాణభత్యాన్ని అక్రమంగా డ్రా చేసిన ఎనిమిది మంది ఉద్యోగుల నుంచి రికవరీ కోసం తాజాగా మెమో జారీ చేశారు. ప్రస్తుతం ఇది సంక్షేమ శాఖలో చర్చనీయాంశమైంది.

_ అక్షరదర్బార్, వరంగల్

## ప్రయాణం చేయకుండానే చేసినట్లు..

- బాల రక్షా భవన్ ఉద్యోగులపై ఆరోపణల పర్వం
- అక్రమంగా అదనపు ప్రయాణ భత్యం విడుదల
- ఇలా ఎనిమిది నెలలు డ్రా చేసినట్లు విచారణలో వెల్లడి
- ఎనిమిది మంది ఉద్యోగుల నుంచి రూ.1.45 లక్షల రికవరీకి నిర్ణయం
- తక్షణ చర్యల కోసం జిల్లా సంక్షేమ అధికారి తాజాగా మెమో

> 02



# పుష్కర పనులు రేయింబవళ్లు జరగాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- సరస్వతి పుష్కరాల పనుల పరిశీలన

అక్షరదర్బార్, కాటారం: కాళేశ్వరంలో ఈనెల 15వ తేదీ నుండి జరిగే సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నాయని, సరస్వతి పుష్కరాల ప్రారంభానికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలుండటంతో శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, జ్ఞాన దీపం, స్టాళ్లు, పుష్కర స్నానాలు ఆచరించే నది ప్రాంతం, పారిశుధ్య ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాట్లు వంటి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు.కొద్ది రోజులు మాత్రమే సమయం ఉన్నందున రేయింబవళ్లు పనులు జరగాలని అధికారులను కాంట్రాక్టర్లు ను ఆదేశించారు. సరస్వతి మాతా విగ్రహం పూలతో ముస్తాబు చేయాలని సూచించారు. పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని, భక్తులు నదిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ పనులన్నింటిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే నిరంతరం పర్యవేక్షిస్తూ, అధికారులకు తగిన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.సరస్వతి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ప్రయాణం చేయకుండానే చేసినట్లు..

- బాల రక్షా భవన్ ఉద్యోగులపై ఆరోపణల పర్వం
- అక్రమంగా అదనపు ప్రయాణ భత్యం విడుదల
- ఇలా ఎనిమిది నెలలు డ్రా చేసినట్లు విచారణలో వెల్లడి
- ఎనిమిది మంది ఉద్యోగుల నుంచి రూ.1.45 లక్షల రికవరీకి నిర్ణయం
- తక్షణ చర్యల కోసం జిల్లా సంక్షేమ అధికారి తాజాగా మెమో



అక్షరదర్బార్, వరంగల్ : సంక్షేమ శాఖలో వరంగల్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఆధ్వర్యంలోని బాల రక్షాభవన్ లో అక్రమాలు చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఈ బాల రక్షాభవన్ లో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగులు తమ విధుల నిర్వహణలో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీరిలో ఎనిమిది మంది ఉద్యోగులు పిల్లల వద్దకు వెళ్లకుండానే వెళ్లినట్లు రికార్డులు సృష్టించి అదనపు ప్రయాణభత్యాన్ని డ్రా చేసినట్లు తెలిసింది. సదరు ఉద్యోగులు సుమారు ఎనిమిది నెలలకు సంబంధించి అదనపు ప్రయాణ భత్యాన్ని అక్రమంగా విడుదల చేసినట్లు విచారణలో రుజువైంది. దీంతో ఈ ఎనిమిది మంది ఉద్యోగుల నుంచి సుమారు రూ.1.45 లక్షలు రికవరీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వరంగల్ జిల్లా సంక్షేమ అధికారి అదనపు ప్రయాణభత్యాన్ని అక్రమంగా డ్రా చేసిన ఎనిమిది మంది ఉద్యోగుల నుంచి రికవరీ కోసం తాజాగా మెమో జారీ చేశారు. ప్రస్తుతం ఇది సంక్షేమ శాఖలో చర్చనీయాంశమైంది.

## డ్రా చేసింది ఎవరంటే..

వరంగల్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఆధ్వర్యంలోని బాల రక్షా భవన్ లో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఎనిమిది మందిపై అక్రమంగా అదనపు ప్రయాణ భత్యాన్ని డ్రా చేశారనే ఆరోపణలు వచ్చాయి. 2023 ఫిబ్రవరి నుంచి సెప్టెంబర్ వరకు విధి నిర్వహణలో భాగంగా ఈ బాల రక్షభవన్ పరిధిలోని పిల్లల వద్దకు వెళ్లకుండానే వెళ్లినట్లు రికార్డులు సృష్టించి అక్రమంగా ప్రయాణభత్యాన్ని విడుదల చేశారనేది ఆరోపణల సారాంశం. ప్రయాణం చేయకుండానే చేసినట్లు డ్రా చేసిన ఉద్యోగుల్లో ఎనిమిది మంది ఉన్నారు. ఫిర్యాదు రావడంతో జిల్లా కలెక్టర్ అక్రమంగా ప్రయాణభత్యం విడుదలపై విచారణకు ఆదేశించారు. జిల్లా ట్రెజరీ అధికారి (డీటీఓ) విచారణ జరిపి కలెక్టర్ కు ఇటీవల నివేదిక అందజేసినట్లు తెలిసింది. ఈ నివేదిక ప్రకారం బాల రక్షా భవన్ లోని ఉద్యోగుల్లో పీఓలు డి రాజు రూ.20,580, బి సరిత రూ.12,410, ఎల్ సీపీఓ ఆర్ సురేష్ కుమార్ రూ.10290, కౌన్సిలర్ పి నరసింహ స్వామి రూ.19,360, ఎస్ డబ్ల్యూ యం ప్రణయ్ కుమార్ రూ.14,580, జె పద్మలత రూ.16280, ఓఆర్ డబ్ల్యూ సుమన్ రూ.23,530, ఎం శ్వేత రూ.28,080 చొప్పున అదనపు ప్రయాణభత్యాన్ని అక్రమంగా డ్రా చేసినట్లు విచారణలో రుజువైందని సమాచారం. ఈ మేరకు విచారణ అధికారి నుంచి నివేదిక అందగానే రికవరీ కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

## రికవరీ కోసం మెమో

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తాజాగా జిల్లా సంక్షేమ అధికారి రూ.1.45 లక్షల రికవరీ కోసం ఈ నెల 8న జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి తదితరులకు మెమో పంపినట్లు తెలిసింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న బాల రక్షభవన్ లోని ఎనిమిది మంది ఉద్యోగుల్లో ఎవరు ఎంత అదనపు ప్రయాణభత్యం డబ్బు విడుదల చేశారు, విచారణ నివేదిక ప్రకారం ఆయా ఉద్యోగి నుంచి రికవరీ చేయాల్సిన డబ్బు మొత్తం వివరాలను మెమోలో పేర్కొన్నట్లు తెలిసింది. అక్రమంగా డ్రా చేసిన అదనపు ప్రయాణ భత్యాన్ని సదరు ఉద్యోగుల నుంచి రికవరికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఆదేశించినట్లు సమాచారం. అయితే రికవరితోనే సరి పెడతారా, అక్రమంగా ప్రయాణభత్యం డ్రా చేసిన ఉద్యోగులపై ఉన్నతాధికారులు శాఖా పరమైన చర్యలూ తీసుకుంటారా అనేది వేచి చూడాల్సిందే.

# 13 కిమీ. ఐఆర్ఆర్

- భూములు అందజేసిన రైతులకు వెంటనే పరిహారం
- పైడిపల్లి వద్ద స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు
- దామెర చెరువు సుందరీకరణ
- జిల్లా కలెక్టర్ సత్య శారద

అక్షరదర్బార్, వరంగల్: ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూములు అందజేసిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటులో భూములు అందజేసిన రైతులకు నష్టపరిహారం చెల్లింపు పురోగతి, దామెర చెరువు సుందరీకరణ, పైడిపల్లిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు, నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ లోని నాయుడు పెట్రోల్ పంప్ నుంచి ఏనుమాముల మార్కెట్ వరకు వయా తిమ్మాపూర్ 13 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి రైతులు అందించిన భూములకు ఇంకను పెండింగ్ లో ఉన్న పరిహారాన్ని ఖిలావరంగల్, ఉర్స్, ఏనుమాముల ప్రాంత రైతులకు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కుడా ఆధ్వర్యంలోదామెర చెరువును సుందరీకరణ, అభివృద్ధి చేయనున్న దృష్ట్యా చెరువును ఇరిగేషన్ శాఖ నుంచి కుడాకు బదలాయింపునకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పైడిపల్లిలో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటర్ ను మరింత అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కుడా పీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్, ఆసుపత్రి పర్యవేక్షకులు మోహన్ దాస్, తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదాయం పక్కదారి పడుతోంది

- మంత్రి సురేఖ దృష్టికి మలక్కపేట శ్రీ ఆంజనేయస్వామి టెంపుల్ ఇన్ కమ్ అంశం
- విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని వినతి
- చర్చనీయమైన 'అక్షరదర్బార్' కథనం

అక్షరదర్బార్, పరకాల: పరకాల మండలం మల్లక్కపేట శ్రీ ఆంజనేయస్వామి ఆలయం ఆదాయం పక్కదారి పడుతుందటాన్ని కొందరు రాష్ట్ర దేవదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆమెను కోరినట్లు సమాచారం. మల్లక్కపేట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు వేల సంఖ్యలో వస్తుంటే హుండీ ద్వారా ఆదాయం రూ.వందల్లో మాత్రమే సమకూరుతుండటం, ఆదాయం వివిధ మార్గాల ద్వారా పక్కదారి పడుతున్న తీరుపై 'అక్షరదర్బార్' పత్రికలో శుక్రవారం 'జగన్నాటకం!' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనంపై స్థానికంగా తీవ్ర చర్చ జరిగింది. ఆలయానికి సమకూరాల్సిన ఆదాయం పక్కదారి పడుతున్న వైనంపై భక్తులు ఆసక్తిగా చర్చించుకున్నారు. ఇందుకు బాధ్యులు ఎవరని ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఆరా తీసినట్లు తెలిసింది. ఈ క్రమంలో సుదీర్ఘకాలం నుంచి ఇక్కడ పాతుకుపోయిన ఓ వ్యక్తి వల్లే ఇలా జరుగుతుందని వారి దృష్టికి వచ్చినట్లు సమాచారం. ఇదిలా ఉంటే స్థానికులు కొందరు మలక్కపేట శ్రీ ఆంజనేయస్వామి ఆలయం ఆదాయం పక్కదారి పడుతున్న అంశాన్ని శనివారం ఫోన్ ద్వారా మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవడం ద్వారా ఆలయ అభివృద్ధికి సహకరించాలని వారు మంత్రిని కోరినట్లు సమాచారం. ఈ మేరకు మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిసింది.


జగన్నాటకం!

# ఐకేపీ బస్తాల తరలింపు.. రైతుల ఆగ్రహం

**పట్టించుకోని సంబంధిత అధికారులు**

అక్షర దర్బార్, తొర్రూరు : ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులకు కష్టాలు తప్పడం లేదు. మద్దతు ధర కల్పించే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసిన వాటిని ఆసరా చేసుకుని నిర్వాహకులు కొందరిని నియమించుకొని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మండలంలోని హరిపిరాల గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడుతున్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు కన్నెత్తి చూడడం లేదు.

**సెంటర్ నిర్వాహకుడిపై రైతుల ఆగ్రహం**

కొనుగోలు కేంద్రంలో గన్ని బ్యాగుల కొరతతో మండలంలోని హరిపిరాల గ్రామ పిఎసిఎస్ సెంటర్ లో చీకటాయపాలెం గ్రామానికి చెందిన రైతు గన్ని బ్యాగులను అమ్ముకోవడంతో పిఎసిఎస్ సెంటర్ నిర్వాహకుడు ధనుంజయ్ పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, రైతుల అనుమతి లేకుండా బస్తాలను వేరే గ్రామానికి చెందిన రైతులకు అమ్ముకోవడం ఏమిటని నిలదీశారు. హరిపిరాల గ్రామానికి వచ్చిన బస్తాలను చీకటాయపాలెం గ్రామానికి ఎలా అమ్ముతారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల చేతివాటంతో బస్తాలను అమ్ముకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతుల ఆందోళనతో గ్రామాల్లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గన్ని బ్యాగుల కొరత లేకుండా చూసి సెంటర్ నిర్వాహకునిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.




# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు

### బీరన్న దేవాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

అక్షర దర్బార్, దుగ్గొండి : తెలంగాణలో ఆలయాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గిర్ని బావి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బీరన్న దేవాలయ పునర్ని ర్మాణ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస రెడ్డి, మట్ట రాజు, చుక్క రమేష్, యూత్ నాయకులు శివాజీ, రాజేష్, కురుమ సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



అక్షర దర్బార్, దుగ్గొండి : మండలం లోని వివిధ గ్రామాల్లో జరిగిన వివాహ శుభ కార్యముల కు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మండలంలోని రేబల్లె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోర్తాల శ్రీనివాస్ - సునీత కుమారుడు సునీల్ - శ్రీజ దంపతులు, ఇదే గ్రామానికి చెందిన మైదం రవి - సునీత కుమారుడు నాగరాజు - జయశ్రీ దంపతుల వివాహానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మేర్గు రాంబాబు, మండల పార్టీ నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ఇన్‌చార్జి ఊరటి రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.





# తాటిముంజ.. భలే మజా

అక్షర దర్బార్, తొర్రూరు : తాటి ముంజలు అనగానే నోట్లో నీళ్లురుతున్నాయ్. వీటిని ఇష్టపడని వారు ఉండరంటే అతి యోశక్తి కాదు. తెలంగాణలో తాటి కల్లు ఎంత ఘనమో.. తాటి ముంజలు అంతే. ఎండాకాలం వచ్చిందంటే చాలు. పల్లె, పట్నం ఎక్కడ చూసినా తెల్ల తెల్ల ముంజలు ముత్యాపు చిప్పల్లా మెరిసిపోతూ నోరూరిస్తాయి. తాటి ముంజలకు అంతర్జాతీయంగానూ పేరుంది.

### తాటిముంజల మజాయే వేరులే

ఎక్కడ చూసినా తాటి ముంజలే కనిపిస్తాయి. నగరాల్లో ఆకుల మధ్యలో ఉంచి అమ్ముతుంటారు. లేత తాటి ముంజలు ఎండ వేడిమి నుంచి కాపాడతాయి. తాటి ముంజలు తినడం కూడా ఓ స్టైలే. పట్టణాలు, నగరాల్లో వీటిని స్పూన్లు, ఫోర్కులతో తింటారు. కానీ పల్లెల్లో అప్పటికప్పుడు తాటికాయ ఒలిచి బొటన వేలితో తీసుకొని తింటుంటే ఆ మజాయే వేరులే. మానవ శరీరానికి ఎక్కువ మేలు చేసేవి తాటి ముంజలు. కేవలం వేసవిలో మాత్రమే ఇవి విరివిగా లభిస్తాయి. గ్రామాల్లో తాటిచెట్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అక్కడ ముంజలు విరివిగా దొరుకుతుంటాయి. సిటీల్లో మాత్రం భారీ రేటు పెట్టీ కొనుగోలు చేయాల్సిందే.

### తాటిముంజలు ఆరోగ్యానికి ఎంతో మేలు

తాటి చెట్టు నుంచి వచ్చే ఈ తాటి ముంజలు తినడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. ఈ తాటి ముంజలు తినడం ద్వారా శరీరానికి కావల్సినంత శక్తినివ్వడంతో పాటు మినరల్స్, చక్కెరను ఇవి సమతుల్యం చేస్తాయి. వీటిలో అధిక మొత్తంలో విటమిన్ బీ, ఐరన్, కాల్షియం ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. గర్భిణీలకు కూడా ఎంతో ఉపకరిస్తుంది. గర్భధారణ సమయంలో ముంజలను తినడం వలన జీర్ణవ్యవస్థ చురుగ్గా పని చేయడంతో పాటు మలబద్ధకం, అసిడిటీ లాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుతాయి. తాటి ముంజలలో ఉండే ఏ, బీ, సీ విటమిన్లు, ఐరన్, జింక్ పాస్పరస్, పోటాషియం




అధిక మొత్తంలో నీరు ఉండడం వల్ల అధిక బరువును తగ్గించడంతో పాటు శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. కాలేయ సమస్య కూడా తగ్గించి శరీరంలో ఉండే విష పదార్థాలను తొలగిస్తుంది. ఈ ముంజలను ఎక్కువగా తినడం వల్ల క్యాన్సర్ నుంచి కూడా దూరంగా ఉంచుతుంది.శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. చాలా మంది ఎక్కువగా ముంజలపై ఉండే పొట్టులాగా ఉండే పై పొరను తీసేసి లోపలి గుజ్జులాంటి పదార్థాన్ని మాత్రమే తింటారు. అలా కాకుండా పొట్టులోనే అనేక రకాల పోషకాలు ఉంటాయని, పొట్టుతోనే తినడం వల్ల ఆరోగ్యానికి మంచిదని వైద్యులు చెబుతున్నారు.






## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణం జీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో కాట్మండీ శ్రీనివాస్ ఏకైక పుత్రిక సంయుక్త- భరత్ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ, రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోర్తాల చంద్రరావు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వంచనగిరి వీరేశం, రేగొండ మండల అధ్యక్షులు తిరుపతి, నాయకులు డాక్టర్ మోటె చిరంజీవి, కె. ఎన్ రావు, హింగే భాస్కర్, రమేష్, శ్రీనివాస్, రాజేశ్వరరావు, బాపూరావు, చందర్ రావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## అడవుల సంరక్షణపై అవగాహన.!

అక్షర దర్బార్, మల్హార్ : మండలంలోని తాడిచెర్ల సెక్షన్ పరిధిలోని మల్లారం బిట్ లో ఉపాధిహామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు శనివారం తాడిచెర్ల సెక్షన్ అధికారి గొడుగు లక్ష్మణ్ అడవుల సంరక్షణపై అవగాహన కల్పించారు. అడవులు నరికినా అటవీ జంతువులకు హాని కలిగించేలా వేటాడినా, కరెంట్ వైర్లు, ఉచ్చులు బిగించినా శాఖాపరమైన చర్యలు, జైలు శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే అడవుల్లో ఉండే సహజ సంపదను తరలిస్తే చర్యలుంటాయని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

అక్షర దర్బార్, తొర్రూరు : మండలం లోని కంటాయపాలెం గ్రామానికి చెందిన గీత కార్మికుడు పల్లె యాకన్న గౌడ్ (48) ఇటీవల తాటి చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలు కాగా, హన్మకొండ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స



పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గీత కార్మికుడి మృతితో కంటాయపాలెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## సంధ్య అకాల మరణం దురదృష్టకరం

### తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్

అక్షర దర్బార్, తొర్రూరు : మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు ఏర్పుల సంతోష్ భార్య ఏర్పుల సంధ్య (31) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అతి చిన్న వయసులో సంధ్య అకాల మరణం దురదృష్టకరమని అన్నారు. మృతురాలి కుమారుడు ఏడుస్తున్న తీరు



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్

అక్కడున్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జనార్ధన్ రాజు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఈదురు వెంకన్న, సీనియర్ నాయకులు రాములు, శంకర్, యాదగిరి, కులపెద్దలు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు వేళాయె





**ఈ నెల 15 నుంచి అట్టహాసంగా ఉత్సవాలు**

- కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు
- లక్షలాదిగా తరలిరానున్న భక్తులు
- అందుబాటులోకి ప్రత్యేక యాప్
- యాప్‌లో భక్తులకు సమస్త సమాచారం

వెతలు తీర్చు మన గోదారి..
వేదమంటి మన గోదారి...
మన పంటలకు జీవగర్ర
మన నోటికి ప్రాణ ధార..
మన జీవితంలో భాగం..

తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారిగా రాష్ట్రంలో సరస్వతి పుష్కరాలు జరగనున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది మే 15 నుంచి 26 వరకు ఈ పుష్కరాలు ప్రభుత్వం నిర్వహించనున్నది. పుష్కరాల ఏర్పాట్లకు ఇప్పటికే ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది. పుష్కరాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, వారికి అవసర మైన మౌలిక సదుపాయాలు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి పనులను సమర్థవంతంగా చేపట్టాలని దేవాదాయ శాఖ మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. కాగా, తాజాగా సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ దేశంలోని భక్తులందరికీ పుష్కరాలకు చేరుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇటీవల హైదరాబాద్ లో మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ చేతుల మీదుగా ఈ యాప్ ప్రారంభమైంది. ఇప్పుడు వినియోగదారులకు అందుబాటులో ఉంది. ఈ యాప్ లో సాధారణ స్నాన ఘాట్, సరస్వతీ ఘాట్ యొక్క స్థానం, ఆలయానికి చేరుకునే మార్గం, బస్ స్టాండ్ వంటి ప్రయాణ ప్రాంగణాలకు ఎలా వెళ్లాలి, వాహనాలు పార్క్ చేసే ప్రదేశాలు, మరియు వైద్య సహాయ కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి అనే వివరాలు పొందుపరచబడ్డాయి. అన్నదాన కేంద్రాలు, ప్రసాదాల విక్రయ కౌంటర్లు, సామాన్లు భద్రపరుచుకునే ప్రదేశాల గురించిన సమాచారాన్ని కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. పుష్కరాలకు వచ్చే భక్తులు కాళేశ్వరం సమీపంలోని ఇతర ప్రసిద్ధ దేవాలయాలైన మేడారం, రామప్ప, మరియు లక్నవరం వంటి పర్యాటక ప్రదేశాల వివరాలను కూడా ఈ యాప్ లో చూడవచ్చు. ఈ విధంగా, ఈ మొబైల్ అప్లికేషన్ పుష్కరాలకు వచ్చే భక్తులకు సమగ్రమైన సమాచారాన్ని ఒక్క క్లిక్ తో అందిస్తూ వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేయనుందని అధికారులు తెలిపారు. అంతేకాకుండా, అన్నదాన కేంద్రాలు, ప్రసాదాల విక్రయ కౌంటర్లు, సామాన్లు భద్రపరుచుకునే ప్రదేశాల గురించిన సమాచారాన్ని కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. పుష్కరాలకు వచ్చే భక్తులు కాళేశ్వరం సమీపంలోని ఇతర ప్రసిద్ధ దేవాలయాలైన మేడారం, రామప్ప, మరియు లక్నవరం వంటి పర్యాటక ప్రదేశాల వివరాలను కూడా ఈ యాప్ లో చూడవచ్చు. ఈ విధంగా, ఈ మొబైల్ అప్లికేషన్ పుష్కరాలకు వచ్చే భక్తులకు సమగ్రమైన సమాచారాన్ని ఒక్క క్లిక్ తో అందిస్తూ వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేయనుందని అధికారులు తెలిపారు.

**అలాంటి గోదారిని కొలిచే మరో సందర్భం వచ్చింది... తెలంగాణ వచ్చిన తర్వాత మొదటి సారి మన ప్రభుత్వం అధికారికంగా సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తున్నది.. ఈ నెల 15నుంచి పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. పుష్కరం.. అంటే 12 సంవత్సరాలు.. అయితే.. ఈ పుష్కరం అన్నమాట ఎక్కువగా మనం నదీ పుణ్యస్నానాల విషయంలో ఎక్కువగా వినియోగిస్తాం.. ఇప్పుడేందుకు ఈ ప్రస్తావన అంటారా? ఈ నెల 15నుంచి మన భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పుణ్యక్షేత్రం నుంచి సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. పవిత్ర గోదావరి నదిలో లక్షలాది మంది భక్తులు పుణ్యస్నాన మాచరించనున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగే మొదటి పుష్కరాలు కావడంతో సర్కార్ ప్రతిష్టాత్మకంగా వేడుకలు నిర్వహించనున్నది. దీనిలో భాగంగా తొలిరోజు శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠానికి చెందిన మాధవానంద సరస్వతిస్వామి పుష్కరాలను ప్రారంభిస్తారు. పుష్కరాలకు సంబంధించి ఇప్పటికే సర్కార్ ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. యాప్‌లో భక్తలకు అవసరమైన అన్ని వసతుల సమాచారం అందుబాటులో ఉంచింది. యాప్ ద్వారా భక్తులు సులభంగా కాళేశ్వరం చేరుకోవచ్చు. గోదావరిలో పుణ్యస్నాన మాచరించవచ్చు.**

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

## మహాబలిపురం నుంచి సరస్వతీ మాత విగ్రహం..

వీఐపీ ఘాట్ వద్ద 20 అడుగుల సరస్వతి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. రూ.3.95 కోట్లతో ప్రయాణ ప్రాంగణం అందుబాటులోకి వచ్చింది. స్నానఘట్టాల మెట్లను అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైతే కొత్త ఘట్లు పూర్తయ్యాయి. దేశంలో ప్రసిద్ధి చెందిన 12 నదులకు పుష్కరాలు జరగడం సంప్రదాయంగా వస్తుండగా ఏటా ఒక నదికి పుష్కరాలు జరుగుతుంటాయి. ఈ 12 నదుల్లో సరస్వతి నది కూడా ఉండటంతో 12 ఏళ్లకోసారి పుష్కరాలు జరుగుతాయి. ప్రాణహిత, గోదావరి నదుల సంగమం అయిన కాళేశ్వరంలో అంతర్వాహినిగా సరస్వతి నది కలుస్తుంది. ఈ ప్రాంతాన్ని పవిత్రమైన సంగమంగా భావిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఈసారి కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మే 15 నుంచి 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు జరగనున్నాయి. కాళేశ్వరం మీదుగా ప్రవహిస్తున్న గోదావరినదిలో మహారాష్ట్ర మీదుగా ప్రవహించే ప్రాణహిత నది కలుస్తుంది. రెండు నదులు సంగమించిన చోట సరస్వతి అంతర్వాహిని నది ఉద్భవిస్తుందని పురాణాలు చెప్తున్నాయి. మే 15వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠానికి చెందిన మాధవానంద సరస్వతిస్వామి పుష్కరాలను ప్రారంభిస్తారు. మే 17వ తేదీన తుని తపోవనం పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి, మే 18వ తేదీన పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామి పుష్కర స్నానం చేస్తారు. మే 19వ తేదీన నాసిక్ త్రయంబకేశ్వర్ లోని మహామండలేశ్వర్ ఆచార్య సంవిదానంద సరస్వతి మహారాజ్, 23న హంపి విరుపాక్ష పీఠాధిపతి విద్యారణ్య భారతిస్వామి పుష్కరస్నానం ఆచరిస్తారు. సరస్వతి పుష్కరాల్లో కాశీ నుంచి వచ్చే పురోహితులు ప్రత్యేక హారతి, హోమాలు చేస్తారు. ఇలా చేయటం తొలిసారి అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పుష్కరాల పూర్తి సమాచారంతో కూడిన వెబ్ పోర్టల్, యాప్ ను దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం కోసం అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. గదుల వసతితో పాట డార్మిటరీ భవనాలను ఏర్పాటు చేశారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నంబర్ కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు.










# కాల్పుల విరమణ

## భారత్ – పాక్ మధ్య ఉద్రిక్తతలకు విరామం

- రెండు వైపులా చర్చలు ఒక కొలిక్కి
- కర్రెగుట్ట కూంబింగ్ బృందం.. తిరిగి సొంత స్థానాలకు..
- తదుపరి ప్రణాళికపై కసరత్తు

అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి : కొద్దిరోజులుగా భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొని రెండు వైపులా దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. రెండు దేశాలు తమ ఆయుధ సంపత్తిని వినియోగించి పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ దాడుల కారణంగా భారత్ కంటే పాకిస్థాన్ కు ఎక్కువ నష్టం జరిగింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందాలు కుదరడంతో సమస్య ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తున్నది శనివారం సాయంత్రం 5గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. ఈ మేరకు భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ దీనిపై స్పష్టతనిచ్చారు. కాల్పుల విరమణ ప్రభావం ఆపరేషన్ కగార్ పైనా పడింది. తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలో కూంబింగ్ పైనా పైనా ఈ ప్రభావం పడింది. దశల వారీగా భద్రతా బలగాలను కేంద్రం వెనక్కి రప్పిస్తున్నది. నిన్నమొన్నటివరకూ కూంబింగ్ నిర్వహించి మావోయిస్టులను మట్టుపెట్టిన ప్రభుత్వం కాస్త వెనక్కితగ్గింది. మావోయిస్టులను ఎరివేతను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కేంద్రం వెనకడుగు వేసింది. ఉన్నఫళంగా కర్రెగుట్టలో ఉన్న భద్రతా బలగాలన్నింటిని తిరిగి తమ యాథావిది స్థానాలకు వెళ్లాలని ఆదేశించిది.

### 5 వేల మంది జవాన్లు వెనక్కి..

దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రిప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్‌పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలూబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు రేపు (ఆదివారం) ఉదయంలోగా భారత్- పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి.

### ఆపరేషన్ సిందూర్‌పై ఫారెన్ సెక్రటరీ ప్రెస్ మీట్

అలాగే కర్రెగుట్టల్లో బంకర్లను ఏర్పాటు చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు గుర్తించిన భద్రతా బలగాలు కర్రెగుట్టలను జల్లడపడుతున్నాయి. గత కొద్దిరోజులుగా జరుగుతున్న కూంబింగ్‌లో పలువురు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్లు జరిగాయి. చాలా మంది మావోయిస్టులు మరణించారు కూడా. అలాగే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు గ్రౌహౌండ్స్ కానిస్టేబుళ్లు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం మరింతగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. దీంతో బార్డర్‌కు వెళ్లేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలను వీడుతున్నారు.



మావోయిస్టుల కోసం కర్రెగుట్టలను జల్లడపడుతున్న సీఆర్‌పీఎఫ్ బలగాలను కేంద్ర హోంశాఖ దశలవారీగా వెనక్కి రప్పిస్తున్నది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందాలు కుదరడంతో సమస్య ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తున్నది. దీనిలో భాగంగానే శనివారం సాయంత్రం 5గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. ఈ మేరకు భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. 'మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారు'' అని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. కాల్పుల విరమణ ప్రభావం ఆపరేషన్ కగార్‌పైనా పడింది. తెలంగాణ_ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలో కూంబింగ్‌పైనా ఈ ప్రభావం పడింది. దశల వారీగా భద్రతా బలగాలను కేంద్రం వెనక్కి రప్పిస్తున్నది. నిన్నమొన్నటివరకూ కూంబింగ్ నిర్వహించి మావోయిస్టులను మట్టుపెట్టిన ప్రభుత్వం కాస్త వెనక్కితగ్గింది. మావోయిస్టులను ఎరివేతను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కేంద్రం వెనకడుగు వేసింది. ఉన్నఫళంగా కర్రెగుట్టలో ఉన్న భద్రతా బలగాలన్నింటిని తిరిగి తమ యాథావిది స్థానాలకు వెళ్లాలని ఆదేశించిది. ఇందులో భాగంగా తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్‌పీఎఫ్ కోబ్రా జవాన్లు తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలూబాక, వీరభద్రవరం, పామునూరు పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలు వెనక్కి మళ్లుతున్నాయి. ఆదివారం ఉదయం లోపు వీరంతా సరిహద్దుల్లోకి వెళ్లనున్నారు. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది.